గుజరాత్‌లో కాంగ్రెస్‌పట్ల వ్యతిరేకత

జనతాపరిషత్తు ప్రధాన ప్రతిపక్షంగా రూపొందే అవకాశం

1961 జనవరి భావనగర్‌లో కాంగ్రెసు మహాసభ జరిగినప్పటినుండీ, కాంగ్రెసుపార్టీ ఎన్నికల కార్యక్రమాలపాలు సాగించడం ప్రారంభించింది. కాంగ్రెసుపార్టీ ప్రచారం పెద్దఎత్తున సాగుతోంది. కాంగ్రెసు పాలనపట్ల ప్రజల అసంతృప్తి పెరుగుతున్నది. అందువలన కాంగ్రెసు ప్రజలలో భయపడుతూంది. ఉధృతమైన ప్రచారంద్వారా, అన్ని ప్రతిపక్ష పార్టీలపై ఆధిగమించాలని కాంగ్రెసు దృఢనిశ్చయంతో పున్నట్లు కన్పిస్తున్నది.

కాని ఈ సన్నాహం ఫలించలేదు. ఎందువల్లనంటే కాంగ్రెసులో ముఠాకక్షల ప్రభావం బలీయంగానే వుంది. తన ప్రతిక్షముఖానూ, ప్రజావెల్లువనూ అణచడానికైనను కాంగ్రెస్ భాయ దేశాయ్ నాయకత్వంక్రింద తన మనుషులను అధికారంలో అట్టిపెట్టేందుకు శ్రీ మొరార్జీ దేశాయి ఆతృతగా వున్నాడు.

కాని, కొంతమంది మంత్రులపైనా, స్థానిక నాయకులపైనా, "బ్రహ్మాస్త్రం"ను ప్రయోగించాలని ప్రయత్నించినప్పటికీ, ఇంతవరకూ క్షేత్రమంగా అణగద్రొక్కబడివున్న విభేదాలు, అవినీతి ఒక్కసారిగా బ్రద్దలయ్యాయి. కాంగ్రెసు కేంద్ర పార్లమెంటరీ బోర్డులో, మొరార్జీ బట్టబయలు కాకతప్పలేదు. ఆయన తీవ్రవ్యతిరేక ముఠాకు అనేక స్థానాల నిర్వక్షతప్పలేదు.

రాష్ట్రప్రభుత్వ వ్యతిరేకత పేరున, అహమ్మదాబాద్, బొంబాయి నగరాలలో అమాయక యువకులను కాల్పించిన శ్రీ మొరార్జీ, తన సంకుచితముఠాతత్వ స్వార్థంకోసం గుజరాతీయ పౌరులు పట్టేటంత పరకూ దిగజారాడు.

మొరార్జీ క్రమతిరస్కరించిన అనేకమంది మంత్రులకు కాంగ్రెసుటిక్కెట్లు యివ్వబడింది. అసలు కుట్రదారుడూ మొరార్జీకి బద్ధవిరోధి అయిన ఫెరిక్ లోక్‌సభ స్థానానికి టిక్కెట్టునివ్వలేదు.

కాంగ్రెసు నాయకులు ఒకరిపై మరొకరు మసిపూసి ప్రచారం చేసుకుంటున్నారు. అవిధంగా వారు ప్రజల్లో నగుబాట్లు పాలవుతున్నారు. వారి నిజస్వరూపం మేమిటో ప్రజలు, మహాగుజరాత్ ఉద్యమ సందర్భంలోనే తెలుసుకున్నారు. కాంగ్రెస్ నాయకులు తాము పోగొట్టుకున్న ప్రతిష్ఠను తిరిగి సంపాదించుకున్నా రనుకున్నంతలోనే, తిరిగి యథాప్రకారానికి వచ్చారు.

ప్రజల్లో అసంతృప్తి తగ్గలేదు సరికదా, పెరిగింది. మహాగుజరాత్ ఉద్యమాన్ని బలప్రయోగంద్వారా క్రమతిరస్కరించి, ఆ ఉద్యమాన్ని అణచివేయాలని ప్రయత్నించిన కాంగ్రెసు, నూతనంగా ఏర్పడిన రాష్ట్రంలో తనకున్న సంఖ్యాబలంవల్ల అధికారం సంపాదించుకుంది.

కాంగ్రెసు 80 మందిని నిలుపగా కాల్చివేసి, తన పాట్టవ పెట్టుకుంది. ఆ ఎన్నికలలో పంస్కరణనే అవకాశంచేయడం కాంగ్రెసు కొనసాగిస్తూవుంది. కాంగ్రెసు ప్రభుత్వం, ప్రజల్లో తీవ్ర అసంతృప్తిని, ఆగ్రహాన్ని పుష్టించింది.

తన తన రాష్ట్రాల్లో ఎలాగే, 'మహా రాష్ట్రంలో కూడా కాంగ్రెసు, అధికారంలో వున్న ముఠావారికి టిక్కెట్లను పంచింది రాజులకూ, లక్షాధికారులకూ, కులనాయకులకూ కాంగ్రెసు టిక్కెట్లు నివ్వజూచింది.

ప్రజా మన్ననలను పొందిన నాయకుడుగా మొరార్జీని తిరిగి దేశాయ్‌ను ప్రయత్నం పథకి బద్ధంగా సాగింది. ఆయన పర్యటన కార్యక్రమాలు విస్తారంగా ఏర్పాటు చేయబడ్డాయి. ఆయన ఎన్నికల ప్రచారం, ఆయన అవకాశవాద ప్రజాస్వామ్య వ్యతిరేక దృక్పథానికి నిదర్శనం.

డయ్యూ, డామన్, గోవాలను భారత సైనికులు విముక్తి చేయడానికి సిద్ధంలేకుండా వ్యతిరేకించినవారెవరనిపి, ఇప్పుడు గోవా విముక్తి పేరుతో ఓట్లను అర్థిస్తున్నాడు. అవి చిత్రం! ఒక కాంగ్రెసు మాత్రమే పరిపాలనకు తగిందనీ, ప్రతిపక్ష పార్టీలు అన్ని స్థానాలూ పోటీచేయడంతేనీ ఆయన వాదిస్తున్నాడు. ఆయన ఆ విధంగా, నానాటికీ ప్రజల్లో తన పార్టీ విశ్వాసాన్ని కోల్పోతున్న వాస్తవాన్ని కప్పిపుచ్చజూస్తున్నాడు.

ప్రజల అసంతృప్తి

కాని, గుజరాత్ ప్రతిక్రియలో చాలాభాగం డబ్బుకు అమ్ముడుపోవడమో, లేదా అణగద్రొక్కబడడమో జరిగింది. అందువలన ఆ పత్రికలన్నీ కాంగ్రెసు ప్రచారాన్నే కొండంతలుగా ప్రచారం చేస్తున్నాయి. తత్ఫలితం ఏమంటే, పత్రికలు, కాంగ్రెస్ అబద్ధాలకు బాకాలనే అభిప్రాయం ప్రజలకు కలింది. అటువంటి పరిస్థితిలో ఒకప్పుడు ప్రజాస్వామ్యాన్ని కాపాడే శక్తిగా వున్న పత్రికలేమాత్రం ఇప్పుడు లక్ష్య శక్తిగా లేవు.

మూడవసారి ఎన్నికల్లో కాంగ్రెసు పట్ల ప్రజల్లో 1957 నాటికన్నా ఎక్కువ వ్యతిరేకత వున్నది. అప్పుడు మహాగుజరాత్ ఉద్యమం అనేక జిల్లాల్లో కొనసాగింది. కాంగ్రెసు వ్యతిరేక చైతన్యం నేడు ప్రజల్లో అన్ని జిల్లాల్లోనూ అధికమవుతూంది. కాంగ్రెసు పాలనలో ప్రజలు విసుగెత్తిపోయారు. కాంగ్రెసు పాలనను వదలించుకోవాలనే ఆతృతతో ప్రజలున్నారు.

కాని, ప్రజలముందున్న ప్రత్యామ్నాయ మార్గమేమిటి?

ఈ విషయంలోనే ప్రజలు తాము నిస్సహాయ స్థితిలోనూ, దిక్కుతోచని స్థితిలోనూ వున్నట్లుగా భావిస్తున్నారు.

మహాగుజరాత్ జనతా పరిషత్తు కాంగ్రెసుకు ప్రత్యామ్నాయంగా ఉండేటట్టు లోగడ కన్పించింది. కాని పి. యస్. పి; మరికొంతమంది విచ్ఛిన్నకర ఒత్తిడులూలంగా ఆ సంస్థ గుర్తుచేయబడింది. ఆ కొంత మందిలో కొందరు తిరిగి కాంగ్రెసులో చేరారు. మిగతావారు స్వతంత్రప్రతిక్షంలో చేరారు.

ఈ ఘటనకు ప్రజలు కోపగించుకున్నారు. కాగా నిరుత్సాహపడ్డారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టడానికైనను ఈ విచ్ఛిన్నకర శక్తులు, కాంగ్రెసు వారితో పాటుగా కమ్యూనిస్టు వ్యతిరేక ప్రచారాన్ని తీవ్రతరం చేశాయి.

ఇంత జరిగినప్పటికీ, నూతన ప్రజాతంత్ర ప్రతిపక్షంగా నూతన జనతాపరిషత్తు అవతరించింది. ఆ తరువాత, 1961 లో అనేక మునిసిపాలిటీలో (బ్రోచ్, అహమ్మదాబాద్ నగరంతో సహా) ఎన్నికలలో అత్యంత బలీయమైన ప్రజాతంత్ర ప్రతిపక్షంగా తయారైనట్టు రుజువైంది. అహమ్మదాబాద్ కార్పొరేషన్‌లో నేడు ప్రధాన ప్రతిపక్షంగా నూతన జనతాపరిషత్తు రూపొందింది. బ్రోచ్ దానికి అధిక సంఖ్యాబలం లభించింది.

ఈ మూడవ జనరల్ ఎన్నికల్లో ప్రధాన ప్రజాతంత్ర ప్రతిపక్షంగా పోటీచేస్తున్నది నూతన మహాగుజరాత్ పరిషత్తు. అనేకమంది ప్రముఖ కమ్యూనిస్టునాయకులు, ఉద్యమ ప్రముఖ ప్రజానాయకులు, జనతాపరిషత్తు టిక్కెట్టు మీద పోటీచేస్తున్నారు

నూతన జనతాపరిషత్తుటిక్కెట్టుతో పోటీచేస్తున్నవారిలో ఈ ప్రముఖులున్నారు: శ్రీయుతులు ఇందులాల్ యాగ్నిక్ (యం. పి.), కమ్యూనిస్టు నాయకులు దినకర్ మెహతా, వాజుభాయిఖుట్టా, చిమన్ మెహతా, ఇందుభాయి పటేల్, భూపేంద్ర మోడి (ప్రస్తుత శాసన సభ్యుడు).

అహమ్మదాబాద్‌లో, జనతా పరిషత్తు మూడు స్థానాలకు పోటీ చేస్తోంది. మణ్డుపు ఇండిపెండెంట్లనూ, ఒక రిపబ్లికన్ పార్టీ అభ్యర్థినీ బలపరుస్తున్నది.

గుజరాత్ జిల్లా లన్నింటిలోనూ, జనతా పరిషత్తు రిపబ్లికన్ పార్టీతో పరస్పర సహకారం చేసుకోవడానికి పొత్తుకుదుర్చుకున్నది.

సౌరాష్ట్రలో జనతా పరిషత్తు 8 స్థానాలకు పోటీ చేస్తోంది. ఖేడా జిల్లాలో మూడు, బరోడాలో 4, బ్రోచ్‌లో 4, పంచమహాల్స్‌లో 3, సూరత్‌లో 8, కచ్‌లో 4 స్థానాలకు పోటీచేస్తోంది.

జనతాపరిషత్తు నాలుగు లోక్‌సభా స్థానాల్లో పోటీచేస్తోంది. సూరత్‌లో పోటీచేస్తున్న మొరార్జీదేశాయికి వ్యతిరేకంగా పోటీ చేస్తున్న జస్వంత్ చౌహాన్‌ను బలపరుస్తున్నది.

జనతాపరిషత్తు అభ్యర్థుల జాబితాలో 16 మంది కమ్యూనిస్టు సభ్యులు, పార్టీ టిక్కెట్టుపై పోటీ చేస్తున్న మరో ఇద్దరు కమ్యూనిస్టు అభ్యర్థులున్నారు. కమ్యూనిస్టు పార్టీ గతంలో పనిచేసినట్టే, మంచిపలుకుబడి కలిగినట్టే ప్రదేశాలలో మాత్రమే పార్టీ కేంద్రీకరించింది పోటీచేస్తున్నది. పలుకుబడి లేకపోయినా, ప్రజానాయకులున్నప్పార్టీ స్వతంత్రపార్టీలు ఎక్కువ స్థానాల్లో పోటీ చేస్తున్నట్లుగా కమ్యూనిస్టుపార్టీ పోటీ చేయుట లేదు. కాంగ్రెసు ప్రధానంగా విమర్శించి, ఎదుర్కొంటున్న దికమ్యూనిస్టుపార్టీనే.

పి.యస్.పి. 50 పెద్దలుకు అనేక స్థానాలకూ, 6 లోక్‌సభ స్థానాలకూ పోటీ చేస్తోంది. ప్రస్తుతమేమో అసెంబ్లీలో ఆ పార్టీకున్న స్థానాలు 4 మాత్రమే.

పలుకుబడిలేని చాలా ప్రాంతాల్లో పి.యస్.పి.పోటీచేస్తోంది. కమ్యూనిస్టులనూ డి ఎం కంటే నే నినాదాన్ని పి.యస్.పి చేట్టింది; ఇందులాల్ యాగ్నిక్‌కు పోటీపెట్టాలని చూసింది. కాని అభ్యర్థిదొరకక విరమించుకున్నది. అయినప్పటికీ యాగ్నిక్‌ను ఓడించాలని పి యస్ పి ఆరాటపడుతున్నది. తద్విపరీతం ఏమంటే, కాంగ్రెసు-పి. యస్. టి యు సి: అభ్యర్థి వాసవదా గెలవడం జరుగుతుందన్నమాట.

కమ్యూనిస్టులను కూడా ఓడిస్తామని పి. యస్. పి. వారు డప్పులు కొడుతున్నారు. వారు స్వతంత్ర పార్టీతో ఏదోరకమైన బప్పందానికి రావాలని ప్రయత్నించారు. పి. యస్. పి. పలుకుబడి, 4 లేదా 5 నియోజకవర్గాలకు మాత్రమే పరిమితమై వుంది.

1962 ఎన్నికలనంతరం, గుజరాత్‌లో స్వతంత్రపార్టీ ప్రభుత్వాన్ని ఏర్పరుస్తానని ఆ పార్టీ డప్పులు కొడుతున్నది. ఈ డాబును సమర్థించుకోడానికైనను ఆ పార్టీ 154 స్థానాల్లోనూ 110 స్థానాలు పోటీ చేస్తోంది; 22 లోక్‌సభ స్థానాల్లో 12 కు పోటీచేస్తున్నది. ఆ పార్టీ అభ్యర్థుల్లో ముగ్గురు మాజీ సంస్థానాధీశులున్నారు.

ఖేడా మెహసానా జిల్లాల్లో, మహాగుజరాత్ ఉద్యమ సందర్భంలో ఏర్పడిన కాంగ్రెసు వ్యతిరేకతను స్వతంత్ర పార్టీ ఉపయోగించుకోగల్గింది. అనేక స్థానాల్లో, ఆ పార్టీ జనతా పరిషత్తుతో పోటీ పడుతున్నది. కొద్దిస్థానాల్లో పి. యస్. పి, రిపబ్లికన్ పార్టీలతోనూ పోటీపడుతున్నది.

గరిష్ఠ సంఖ్యలో అభ్యర్థులను పెట్టాలనే లక్ష్యంతో, స్వతంత్రపార్టీ ముఖ్యంగా పోటీలను నివారించడానికి ఏ మాత్రం ప్రయత్నం వహించలేదు. అదిగాక ఆ పార్టీ, పరోక్షంగా అనేక స్థానాల్లో కాంగ్రెసు విజయానికి తోడ్పడుతున్నది.

మొరార్జీ దేశాయి, గైకవాడ్ మహారాజాలకు స్వతంత్రపార్టీ పోటీ పెట్టనని ప్రకటించింది. ఆ పార్టీ విధానాలకు వారు సన్నిహితులుగా వున్నారనేది స్పష్టమే. స్వతంత్రపార్టీ తన ప్రచారాన్ని ప్రధానంగా కాంగ్రెసుకు కమ్యూనిస్టులకు కూడా వ్యతిరేకంగా సాగిస్తున్నది.

పి యస్. పి. కూడా మొరార్జీకి పోటీ పెట్టడానికి నిరాకరించింది. గ్రామీణ ప్రాంతాల్లో స్వతంత్రపార్టీ కుల ప్రాతిపదికపై క్షత్రియ సభితో పొత్తు కుదుర్చుకున్నది రాష్ట్రమంతటా జనసంఘం కూడా చాలమంది అభ్యర్థులను పెట్టింది. అదే విధంగా అనేకమంది ఇండిపెండెంట్లు కూడా నామినేషన్లు దాఖలుచేశారు.

ఆవిధంగా పరిస్థితి అంతా గందరగోళంగా వుంది కాంగ్రెసు ఈ గందరగోళంపై ఆధారపడి ఎక్కువ స్థానాలు గెల్చుకోవాలనిచూస్తోంది కాని, పరిస్థితి ఈ విధంగా వున్నా, ఈసారి కాంగ్రెస్ ఎక్కువ స్థానాలను కోల్పోతుంది; ప్రస్తుతం వున్న ప్రతిపక్ష పార్టీలు ఎక్కువ స్థానాలను సంపాదించుకొంటాయి.

(ప్రతిపక్షాలకు 50 స్థానాలకుపైగా లభించే అవకాశం ఉండవచ్చు. కాని ప్రతిక్షం మాత్రం చీలిపోయి వుంటుంది. ప్రధాన ప్రతిపక్ష శిబిరాలు స్వతంత్రపార్టీ, జనతాపరిషత్తు అవుతాయి. (న్యూఏజ్ నుండి)

టోకియోలో విద్యార్థుల ప్రదర్శన

నెదర్లాండ్స్ రాయబార కార్యాలయం ఎదుట

టోకియో, ఫిబ్రవరి 15

పశ్చిమ ఇరియన్‌కు జపాన్ ద్వారా డబ్బు, సైన్యాలు వెళ్ళడాన్ని నిరసించుతూ టోకియోలోనున్న ఇండోనేషియా విద్యార్థులు 200 మంది నేడు నెదర్లాండ్స్ రాయబార కార్యాలయం యెదుట నిరసన ప్రదర్శన చేశారు

రాయబార కార్యాలయంలోనికి విద్యార్థులు రాళ్లు రువ్వగా కిటికీలు పగిలిపోయాయని "రాయిటర్" విలేకరి తెలియజేస్తున్నాడు.

రాయబార కార్యాలయం ఆవరణలోనికి విద్యార్థులను జపాన్ పోలీసులు ప్రవేశింపనివ్వలేదు. ఆ సందర్భంలో విద్యార్థులకు, పోలీసులకుమధ్య ఘర్షణ జరిగింది.

పోలీసులు పైన దౌర్జన్యంగా ప్రవర్తించారన్న ఆరోపణపై 8 విద్యార్థిని అరెస్టు చేశారు విద్యార్థి ప్రతినిధులు కొందరు లోపలికి వెళ్ళి తమ కోర్కెలను తెలియజేశారు.

అలాగే మరికొందరు విద్యార్థులు జపాన్ విదేశాంగ మంత్రిత్వశాఖ కార్యాలయంలోకి వెళ్ళి పశ్చిమ ఇరియన్‌కు స్వాధీనపరిచేయడంలోజపాన్ వినియోగపడడాన్ని ఆపాలనికోరారు

శ్రీ బచన్ సింగ్ జాడ యింకా తెలియలేదు

లూధియానా, ఫిబ్రవరి 15

లూడియానా ఉత్తర నియోజకవర్గంలోని ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ బాబూ బచన్ సింగ్ జాడ ఇంకా వింకా తెలియలేదు ఫిబ్రవరి 6 వ తేదీ నుండి ఆయన కనబడ్డంలేదు

కేరళలో లోక్‌సభ ఎన్నికల పోటాపోటీల తీరు

తిరువనంతపురం, ఫిబ్రవరి 14

కేరళరాష్ట్రంలో లోక్‌సభకు జరిగే ఎన్నికలు దగ్గరపడుతున్నకొద్దీ రాజకీయపార్టీల నాయకులూ కార్యకర్తలూ విసిరివేసినట్లు దూరంగావున్న నియోజకవర్గాల మీద కేంద్రీకరించి అక్కడ ఉత్సాహోత్తేజాలను రేపెట్టడానికి పూనుకుంటున్నారు.

కేరళరాష్ట్రంలో గతిపదేళ్ళలో ఇతర రాష్ట్రాల ప్రజలకంటే ఎక్కువసార్లు ఎన్నికల అనుభవాన్ని గడించారు. అందుచేతయీ రాష్ట్రంలోవున్న 80,00,000 ఓటర్లలో అధికభాగం ఇప్పటికే ఎవరికివారికి వోటు చేయాలో నిర్ణయించుకున్నారు. చివరకు పోటీ ఎడతెగనీ లుకూడాలవల్ల ప్రచారాలు ఉద్ధృతం అంతా మార్పులుగుతూందన్న సమ్మకాన్ని వెల్లడించడంలేదు.

కాబట్టి ఇప్పుడీప్రాంతాల కృషిఅంతా వారివారి బలమైన కేంద్రాలలోనే జరుగుతూంది; తమ వోటర్లను అత్యధిక సంఖ్యలో పోలు చేయించుకోవాలని

గత కొద్దిరోజులుగా కొన్ని ప్రాంతాలలో ఎన్నికల ప్రచారం ఉధృతమైనా అసలుపోటీలేని ప్రాంతాలు కూడా మరికొన్ని వున్నాయి.

కాంగ్రెసు, పి. యస్. పి. పక్షాలు కమ్యూనిస్టు ద్వేషాన్నే ప్రధానం ఎన్నికల ప్రచారం ఆయుధంగా ఉపయోగిస్తున్నాయి

కమ్యూనిస్టుపార్టీ తానిచివరకు పంపాదించిన సంఖ్యాబలాన్ని నిలబెట్టుకోవాలనుకుంటోంది. గత పార్లమెంటులో వున్న 29 మంది కమ్యూనిస్టు సభ్యులలోను 10 మంది కేరళవారు. వీరిలో 9 మంది కమ్యూనిస్టులు; ఒకరు కమ్యూనిస్టు బలంతో నెగ్గిన ఇండిపెండెంటు.

ప్రస్తుతం జరిగే ఈ ఎన్నికలలో కాలికోడ్, ముకుందపురం, ఎర్నాకులం, తిరువనంతపురం నియోజకవర్గాలలో ముఖ్యమైన పోటీలు జరుగుతున్నాయి.

లోక్‌సభలో కమ్యూనిస్టుపార్టీ ఉపనాయకుడు శ్రీ ఎ కె గోపాలన్ తిరిగి పోటీచేస్తున్నారు. క్రిందటి సారి ఈయన ఒక ఇండిపెండెంటు మీద సంపాదించిన పోటీలో 5,000 వోట్ల మెజారిటీతో గెలిచారు. ఇప్పుడు ప్రముఖ పి.ఎస్.పి. నాయకుడు శ్రీ కె. ఆర్. కురుప్, జనసంఘ అభ్యర్థి ఒక ఇండిపెండెంటుకూడా రంగంలో వున్నారు.

కాలికోడ్ లో కన్నడ భాషమాట్లాడే ప్రాంతం కొంతవుంది; దీనిని మైసూరులో కలపాలని కర్నాటక ఏకీకరణ సమితి ఆందోళన చేస్తూంది. శ్రీ కరుణాకరన్ కర్నాటకుడే. కాంగ్రెసు-పి ఎస్.పి. ఒప్పందం క్రింద ఈయన్ను కాంగ్రెసు బలపరుస్తున్నది.

మరోవోటపోటీముకుందాపురంలో. కొచ్చిన్ రాష్ట్రం వుండగా ముఖ్యమంత్రిగావున్న శ్రీ పాంపల్లి గోవిందమీనన్ ఇక్కడ కాంగ్రెసు అభ్యర్థి. 1957 లో ఈ ముకుందాపురంలోక్‌సభ నియోజకవర్గంలో భారీగా వున్న చలకుడి అసెంబ్లీ స్థానంలో ఈయన పోటీ చేసి ఓడిపోయారు. ఇప్పుడు వీరితో ప్రస్తుత లోక్‌సభ సభ్యుడు శ్రీ టి.సి ఎన్. మీనన్ (కమ్యూనిస్టు) పోటీ చేస్తున్నారు పి. ఎస్. పి. కాంగ్రెసును బలపరుస్తున్నది.

ఎర్నాకులం నియోజకవర్గం రాష్ట్రమంతటా ఆసక్తి కలిగిస్తోంది. దాదాపు 1957 పోటీయే పునశ్చరణం అవుతుంది. కాకపోతే ఆనాడు నలుగురు పోటీదార్లు వుంటే యీనాడు ముగ్గురే వున్నారు ఆనాడూ యీనాడూ ఒకే అభ్యర్థులు. కాంగ్రెసు అభ్యర్థిగా కేంద్ర ఆహార శాఖామంత్రి శ్రీ ఎ. ఎం. థామస్ నిలబడ్డారు కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ ఎం. ఎం. అబ్దుల్ కాదర్, ఇండిపెండెంటు శ్రీ ఎస్. పి. లూయిజ్ పోటీ వున్నారు. ఈ ఎన్నికలలో మొట్టమొదటిసారిగా "పాలీ కాప్టర్"ను ప్రచారంలో సంధ్యోగించింది యీ లూయిజే.

శ్రీ థామస్ గతసారి పదివేల ఓట్ల మెజారిటీతో నెగ్గారు. ఆయనకు 48-27 శాతం ఓట్లు రాగా, శ్రీ కాదర్‌కు 44-66 శాతంవచ్చాయి.

ఇక తిరువనంతపురం ఒక ప్రతిష్ఠాత్మకమైన కృషి జరిగే ఉండేది. "ఆకాడమీ"లు అర్థశతాబ్దం క్రితం నాటి కథలకు బహుమతులు పుట్టుతున్నాయి. పోడియోలుకూడా కళాకారులను ఒకవిధంగా పోషిస్తున్నాయి. గాని వాటివిషయ ఎవరూ బతికుండాలా శ్రద్ధ తీసుకుంటున్నాయి. (ఒక ప్రసంగం అదిన మనిషిగాని, నాటకం రాసినవాడుగాని, పాడినవాడుగాని మరి మూడు నెలలకాలం జీవించి మైక్ తలపెట్టాడు.)

ఇదే ఇంకోవిధంగా చెప్పాలంటే కళాకారులకు బ్రతుకు తెరువు కల్పించడంలో ప్రభుత్వం ఏ కళా వ్యాపారస్థుడితోనూ పోటీపడలేకుండాలేదు. ఇది చాలా గొప్ప అవలక్షణం.

కళాకారుడుగా అతడి కళాశక్తి దానితో వ్యాపార సరుకు ఏవిధంగా రూపొందుచేయాలో, దాన్ని ఎట్లా అమ్మాలో పెట్టుబడి ఎట్లా (లేక వారి మనుషులు) నిర్ణయిస్తారు.

కళాకారుడు ఈ పరిస్థితిలో తాను సంఘానికి ఏమి ఇవ్వాలి, సంఘంనుంచి తాను ఏమి పొందాలి అన్న సమస్యను తానై తేల్చుకోలేడు అతడు సంఘానికి ఏమి ఇవ్వాలో తేల్చేవాడు అతనికి డబ్బు ఇచ్చేవాడు - సమాజానికీ, కళాకారుడికీ మధ్య అతను పెట్టినిగోడ కళాకారుడు తన కళద్వారా సమాజంతో ఎటువంటి సంబంధం పెట్టుకోవలసి వస్తుందో అతి లెక్కలోకరాదు; కళా ప్రయోజనం నిర్ణయించే హక్కు పెట్టుబడిదారునిది.

ఈ పరిస్థితిలో కళాకారుడు చిత్రమైన పరిణామం పొందుతాడు; అతని కళా ప్రతిభను మొదిట గుర్తించి అతనికి ఉన్నతస్థానం ఇచ్చిన వారి ఆభిరుచులు కన్నకూడా కళాకారుడు దిగజారిపోవచ్చు! "విశ్వాసం పెరుగుతుంది, మనుషులు గౌరవిస్తారు." అని గోల్డ్‌స్మిత్ చెప్పినది కళాకారుడి విషయంలో అక్షరాలా నిజమవుతుంది.

ఈ వ్యాపారకళలు మధ్య తరగతి సంస్కారాన్ని ప్రతిబింబిస్తే కళాకారుడి స్థితి అంతేగా అధ్వాన్నం కాకపోను. కాని సామాన్యంగా ఈ కళలు కొలవారి సంస్కారాన్ని లేనివారికి మింగుడు పడేటట్టుగా తీర్చిదిద్ది డబ్బు చేసుకుంటాయి. అటువంటి కళలు జీవితాన్ని ప్రతిబింబించవు, వాస్తవాన్ని దూరంగా ఉంచుతాయి, కృత్రిమంగా తయారవుతాయి.

ఇందుకు కళాకారుడు సమ్మతించాడా తన అంతరాత్మను చంపుకొని నాలుగుడబ్బులు చేసుకుంటాడు. లేదా కనబడని భూతాలతో కుస్తీపట్టి చివరకు తనకు కళావృత్తి లేకుండా చేసుకుంటాడు.

మన ప్రభుత్వం వర్గరహిత సమాజం లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ, మనం పెట్టుబడిదారీ సంస్కృతి యుగపు ప్రథమపాదంలోనే వున్నాం. కృతకమైన కళలు ఇప్పుడే మనకు ఆరంభమయాయి. అనేక కళాసంఘాలలో మనకున్న చెప్పుకోదగిన కళాకారులు ఎమిమ్యాస్సు,వారికి కళలు వృత్తికాదు.

కాని బూర్జువాసంస్కృతి ప్రబలమై ఉండే దేశాలలో ఇటువంటిది సాధ్యం కాదు. కళా వ్యాపారులమధ్య పోటీ ఉంటుంది. ఈ పోటీ వల్లకంటే అనేకవందలమంది కళాకారులు ప్రతిరంగంలోనూ తమ కళలను వృత్తిగా పెట్టుకుని బతికగలుగుతారు. ప్రజాసామ్యంలో సాంఘిక చైతన్యం మెరుగుగా ఉంటుంది. ప్రజలకూ, కళాకారులకీ మధ్య పెట్టుబడిదారు కొంచెం ముఖ్యంగా ఉన్నప్పటికీ కేవలం గోడపెట్టినట్టుగా ఉండలేదు. అందుకే బ్రిటన్, అమెరికా, జర్మనీ, ఫ్రాన్స్ మొదలైన దేశాలలో గొప్ప కళాకారులు తమ కళలలో జీవనోపాధి కలిగించుకున్నారు. వారిలో కొందరు తమ కళలద్వారా ప్రజలలో విప్లవ చైతన్యంకూడా తీసుకు రాగలిగారు.

వర్గరహిత సామాజిక వ్యవస్థను స్థాపించడమన్నది శుష్కక్రియం కాని పక్షంలో మన ప్రభుత్వం ఈపాటికి కళాకారులు ముందుకు రావటానికి

పశ్చిమ ఇరియన్‌కు స్వయం నిర్ణయ హక్కుఉన్నదట!

అక్కడి కౌన్సిల్ తీర్మానం

హాలెండియా, ఫిబ్రవరి 15

పశ్చిమ ఇరియన్ ఇండోనేషియాలో అంతర్భాగమేనని, అందువల్ల పశ్చిమ ఇరియన్ ప్రజలు ఇండోనేషియా పౌరులేనన్న వాస్తవాన్ని ఆ గీకరించడానికి పశ్చిమఇరియన్ ప్రతినిధులమండలి నేడు నిరాకరించింది.

తమ రాజకీయ హోదాను నిర్ణయించుకొనే హక్కు పశ్చిమ ఇరియన్ ప్రజలకున్నదని మండలి చేసిన ప్రకటన తెలియజేసింది.

ప్రతినిధుల మండలి ప్రత్యేక సమావేశాంతరం ఈ ప్రకటన వెలువరించింది.

ప్రస్తుతం పశ్చిమ ఇరియన్ డెల్టు వలస పెత్తందార్లు ఆధిపత్యం క్రింద ఉన్నది.

1945 లో ఇండోనేషియా రిపబ్లిక్ చేసిన ప్రకటనతో స్వయం నిర్ణయ హక్కును పశ్చిమ ఇరియన్ కూడా పొందుకొన్నదన్న అంశాన్ని మండలి నిరాకరించింది.

లావోస్ పరిస్థితిపై కెన్నెడీ వ్యాఖ్య

వాషింగ్టన్, ఫిబ్రవరి 14

లావోస్‌లో యుద్ధవిరమణకు అంతకంతకూ విఘాతాలు ఎక్కువవుతున్నాయనీ, అది గనుక పూర్తిగా భగ్నమయితే అమెరికా ప్రభుత్వం చాలా తీవ్రమయిన నిర్ణయం తీసుకోవలసి వస్తుందనీ, కెన్నెడీ నేడు పత్రికా విలేకరులతో అన్నారు.

అక్కడ తటస్థ మిశ్రమ మంత్రివర్గ నిర్మాణ ప్రయత్నాలు గత 60 రోజులుగా చాలా మందకొడిగా సాగుతున్నాయన్నారు. ఇప్పుడు అభివృద్ధి కనపడుతున్నదని ఆశిస్తున్నానన్నారు.

పాథెట్ లావోలో కమ్యూనిస్టు సేనల మరింత ముందుకు జరిగాయనీ, అక్కడ చాలా ప్రమాదకర పరిస్థితి ఏర్పడుతూ ఉండవచ్చునని ఆయన అన్నారు.

క్యూబాను వెలివేస్తూ, అమెరికా దేశాల సంస్థ నిర్ణయించడం విరాస ప్రణాళికకు పూర్తిగా విరుద్ధమని ఆయన నిశితం చేశారు.

క్యూబాతో శాంతియుత సంప్రదింపులు జరపడానికి అమెరికా నిరాకరించి, ఆ దేశంపై దెబ్బతీయడానికే గట్టిగా ప్రయత్నిస్తున్నదన్నారు.

భారత ప్రతినిధి యూ ప్రసంగం

భారత ప్రతినిధి శ్రీ సి. యస్. యూ ప్రసంగిస్తూ వివిధ దేశాలమధ్య శాంతియుత సహజీవనమే భారత ప్రభుత్వ విధానమన్నారు. క్యూబా, అమెరికా దేశాలమధ్య కూడా ఇదే శాంతియుత సహజీవనం నెలకొనాలనేదే తమ అభిలాష అన్నారు

క్యూబాను వెలివేస్తూ అమెరికా దేశాల సంస్థచేసిన నిర్ణయాన్ని యూ ఖండించారు.

"ఒక దేశంలోని ప్రభుత్వాన్ని ఆమోదించేందుకుగాని, ఆమోదించకపోవడానికిగాని, అంతర్జాతీయ న్యాయసూత్రాలప్రకారంయుక్తకారణాలకూ ఉంది. ఒకదేశంతో దౌత్యసంబంధాలు పెట్టుకోడానికిగాని, పెట్టుకోకపోవడానికిగాని మరొక దేశానికి హక్కు ఉంది. కాని, కొన్ని కారణాలకి కూడబలుక్కుని, మరొక దేశం తన సామాజిక, రాజకీయ వ్యవస్థను మార్చుకోవాలనే ఉద్దేశంతో ఒక తీవ్రమయిన నిర్ణయం తీసుకోవలసి వస్తుందనీ, కెన్నెడీ నేడు పత్రికా విలేకరులతో అన్నారు.

అక్కడ తటస్థ మిశ్రమ మంత్రివర్గ నిర్మాణ ప్రయత్నాలు గత 60 రోజులుగా చాలా మందకొడిగా సాగుతున్నాయన్నారు. ఇప్పుడు అభివృద్ధి కనపడుతున్నదని ఆశిస్తున్నానన్నారు.

పాథెట్ లావోలో కమ్యూనిస్టు సేనల మరింత ముందుకు జరిగాయనీ, అక్కడ చాలా ప్రమాదకర పరిస్థితి ఏర్పడుతూ ఉండవచ్చునని ఆయన అన్నారు.

అమెరికా ప్రభుత్వ దుష్టవిధానాలు

విరాస రాజకీయ కమిటీలో రష్యా, భారత ప్రతినిధుల విమర్శ

విరాస, ఫిబ్రవరి 14

అమెరికా దేశాల సంస్థను ఒక సైనిక కూటముగా మార్చడానికి యుసైడ్ స్టేట్స్ (అమెరికా) ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని, సోవియట్ ప్రతినిధి వాలెరియన్ జోరిన్ నేడు విరాస రాజకీయ ఉపసంఘంలో ప్రసంగిస్తూ విమర్శించారు. దక్షిణ అమెరికా దేశాలపట్ల అమెరికా ప్రభుత్వం సాగిస్తున్న విధానాలను తీవ్రంగా విమర్శించారు అనుకరణపై క్యూబా చేసిన ఫిర్యాదు తిరిగి చర్చకు వచ్చిన సందర్భంలో ఈయన ప్రసంగించారు.

క్యూబాను వెలివేస్తూ, అమెరికా దేశాల సంస్థ నిర్ణయించడం విరాస ప్రణాళికకు పూర్తిగా విరుద్ధమని ఆయన నిశితం చేశారు.

క్యూబాతో శాంతియుత సంప్రదింపులు జరపడానికి అమెరికా నిరాకరించి, ఆ దేశంపై దెబ్బతీయడానికే గట్టిగా ప్రయత్నిస్తున్నదన్నారు.

భారత ప్రతినిధి యూ ప్రసంగం

భారత ప్రతినిధి శ్రీ సి. యస్. యూ ప్రసంగిస్తూ వివిధ దేశాలమధ్య శాంతియుత సహజీవనమే భారత ప్రభుత్వ విధానమన్నారు. క్య